

## కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడగానే 90 రోజుల్లో అమలు చేస్తాం

దుమ్ముగూడెం: ఎన్నికల ప్రచారంలో భాగంగా దుమ్ముగూడెం మండల పరిధిలోని నిమ్మలగూడెం ఎన్. లక్ష్మీపురం, కే.లక్ష్మీపురం, పర్ణశాల,చిన్న బండిరేవు, పెద్దనల్లబెల్లి గ్రామాల్లో పర్యటించిన భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడగానే 90 రోజుల్లో అమలు చేస్తామని గిరిజనులకు పోడుభూమి పట్టాలిచ్చిన చరిత్ర ఒక కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేద ప్రజలకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని ఈనెల 30వ తారీకు జరగబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం ఇటీవల మృతిచెందిన కె. లక్ష్మీపురం కాటాయిగూడెం, గ్రామాలకు చెందిన పార్షిక వెంకటేష్, గణపతి,కల్లూరి రవి కిరణ్ కుటుంబాలను పరామర్శించిరు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక అబ్బులు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సీతారామారావు, సీనియర్ నాయకులు భద్రాచలం మాజీ ఎంపీపీ గొంది బాలయ్య,మైనారిటీ నాయకులు షేక్ అక్బర్,కుంజా శ్రీనివాసరావు, జువ్వాల వేమన రెడ్డి,పిలక వెంకటరమణారెడ్డి,తోటమల్ల సుధాకర్ ,పూజారి సూర్యచంద్రరావు, పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, నర్సాపురం సర్పంచ్ వర్ష శివరామకృష్ణ,తోటమల్ల సంగీతరావు,తెల్లం హరికృష్ణ,మాజీ సర్పంచ్ కంగళ వెంకటేష్,జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా, డివిజన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ లంక శివ,యూత్ మండల ప్రెసిడెంట్ కోడి చంటి,సరియం వీర్రాజు,మట్ట నరసింహారావు ,లంక సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పెద్ద జీతగాడిగా పనిచేస్తా..

### - మక్తల్ బిజెపి అభ్యర్థి ఎం జలంధర్ రెడ్డి..



మక్తల్ నవంబర్ 23 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ : మక్తల్ నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు పెద్ద జీతగాడిగా పనిచేస్తూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని మక్తల్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని పులిమామిడి, బిజ్వార్, పెద్ద జట్రం తదితర గ్రామాల్లో ఎన్నికల ఇన్చార్జి, కోలార్ ఎంపీ మునిస్వామి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి కొండయ్యతో కలిసి గురువారం ఆయన పర్యటించి, ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బిజెపి శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు నడుస్తున్నాయని, ప్రజలు బిజెపిని ఆదరించి తెలంగాణ రాష్ట్రంలోనూ అధికారం కట్టబెడితే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ?

## ఎమ్మెల్యేగా ఒక్కసారి తనకు అవకాశం కల్పించండి.. భువనగిరిని ఆదర్శవంత నియోజకవర్గం తీర్చిదిద్దుతా

### బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి ఎమ్మెల్యేగా ఒక్కసారి తనకు అవకాశం కల్పించి గెలిపించాలని, భోనగిరిని ఆదర్శవంత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని భువనగిరి బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి ఈ రోజు వలిగొండ మండలం గోకారం గ్రామంలో ప్రచారంలో భాగంగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొని బిజెపి ఎన్నికల మేనిఫెస్టో గురించి తాను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత భువనగిరి నియోజకవర్గంలో చేసే అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు.

# సంక్షేమ పథకాలు కావాలంటే కేసీఆర్ ప్రభుత్వం రావాలే

### బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 1000 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరిక

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ (వాయిస్ టు డే) : హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ మరియు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ గౌడ సంఘం మరియు బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఇంత పెద్ద ఎత్తున తరలిరావడం ఆనందంగా ఉందని అన్నారు. మీ అందరి సహాయ సహకారాలతో నాలుగు పర్యాయాలు గెలవడం జరిగిందని, మీరంతా కూడా గులాబీ కుటుంబానికి రావడం సంతోషకరమని అన్నారు.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో 19 బీసీ కులాలకు భవన నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు.బీసీల కోసం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని

న్యూ శాయ%శీ%పేట లో బీసీ భవనం నిర్మాణాన్ని పూలే భవన నిర్మాణం పేరుతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం ఆత్మగౌరవంగా బీసీల అందరిని చూస్తుందని అదే విధంగా రాష్ట్ర రాజధానిలో ఆత్మగౌరవ భవనాలకు స్థలాలు ఇచ్చి,వారు కట్టుకోవడానికి వాటి నిర్మాణాలకు నిధులను కూడా ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్,బిజెపి, టిడిపి పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క భవన నిర్మాణానికైనా స్థలం కేటాయించడం, నిర్మాణానికి నిధులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్లీజ్ ఒక్క ఛాన్స్ అంటూ కాంగ్రెస్ నాయకులు ప్రగల్బాలు పలుకుతున్నారని ఉద్యమ సమయంలో కనబడని నాయకులు మీ కష్టసుఖాలలో పాలుపంచుకొని నాయకులు బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేటువంటి నాయకులు ఎన్నికలు రాగానే ఒక్క ఛాన్స్ అంటూ మీ ఇంటి ముందుకి వచ్చి, మిమ్మల్ని ఓట్లు అడుగుతున్నారని అన్నారు. అటువంటి వారిని తరిమికొట్టాలని సూచించారు. ఏ సమయంలోనైనా మీ మధ్యలోనే ఉన్నానని, ఒక అన్నగా, తమ్ముడిగా, ఒక కొడుగ్గా మీకు పని చేశానని నన్ను గెలిపిస్తే ఐదేళ్లు మీకు సేవకునిగా పని చేస్తానని, రాబోయే రోజులలో బీసీ బందు, మైనారిటీ బందు, దళిత బంధు రావాలంటే కెసిఆర్ తప్పకుండా గెలవాలని, రాష్ట్రం బాగుపడాలంటే కెసిఆర్ ను గెలిపించాలని,కేసీఆర్ ను గెలిపించకపోతే రాష్ట్ర అతల కుతలం అవుతుందని అన్నారు.కర్ణాటక మోడల్ అని చెప్పుకుంటున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ ఇస్తున్న ఐదు గంటల కరెంటు కావాలా, 24 గంటలు ఇక్కడ ఇస్తున్నాము కాబట్టి తెలంగాణ రాష్ట్రం మోడల్ కావాలా అనేటువంటి విషయాన్ని ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. సీఎం భరోసా కింద రూ.400 గ్యాస్ కలెక్షన్, కళ్యాణ లక్ష్మి,గృహలక్ష్మి, సంక్షేమ పథకాలు కావాలంటే కేసిఆర్ ప్రభుత్వం రావాలని అన్నారు.ఇక యువత కోసం ఉద్యోగ, ఉపాధి కోసం దేశ విదేశాలకు పోతున్నారని అలా పోకుండా ఉండడానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కేటీఆర్ గారి ప్రోత్బలంతో ఇక్కడ రెండు ట్రైసిటీసులలో ఆరు ఐటి కంపెనీలను ప్రారంభించామని ఈ సందర్భంగా తెలిపారు.వారికి స్కిల్ డెవలప్మెంట్ కింద నైపుణ్య శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని అన్నారు. మిమ్మల్ని చూస్తూ ఉంటే నాకు గెలుపు సునాయాసంగా ఎప్పుడో ఖాయం అయిందని, 50 వేల భారీ మెజారిటీతో గెలుస్తామనే ధీమాను వ్యక్తం చేశారు.

బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, గోప హనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 1000 మంది బీసీ నాయకులు పార్టీలో చేరారు. వీరందరికీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్ సభాధ్యక్షత వహించగా,నాయకులు విద్యాసాగర్, వినోద్, మల్లయ్య తోపాటు తదితరులు పాల్గొన్నగ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం,గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం నాయకులు పులి మోహన్ గౌడ్,అరుంధతి, రమేష్ గౌడ్, మోహన్, భాను ప్రకాష్,అనిల్, బండి నారాయణ ఆరెల్లి ధనుంజయ్ అంబీర్ శ్రీకాంత్ మోటపోతుల రాజ్ గౌడ్ బుర్ర శ్రీనివాస్ తో పాటు తదితరులు పార్టీలో చేరారు.

## కామారెడ్డిలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్... పార్టీ మారిన దోమకొండ జడ్పిటిసి...

### జడ్పిటిసి తిరుమల్ గౌడ్‌కు కాంగ్రెస్ శాలువా కప్పిన పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి



దోమకొండ నవంబర్22(వాయిస్ టుడే) కామారెడ్డి నియోజకవర్గంలో అధికార బి ఆర్ ఎస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. సీనియర్ నాయకులు దోమకొండ జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు షబీర్ ఆలీ, మధుయాష్కి, వీరవత్రి అనిల్ ఆధ్వర్యంలో కరీంనగర్లో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి స్వయంగా తిరుమల్ గౌడ్ కు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. గురువారం నాడు కరీంనగర్ పట్టణంలో దోమకొండ జడ్పిటిసి తిరుమల గౌడ్ సింగల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే వీరవత్రి అనిల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు బీసీసీ అధ్యక్షులు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించినట్లు జెడ్పిటిసి తిరుమల గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని సీనియర్ నాయకుడు దోమకొండ జడ్పిటిసి తిరుమల గౌడ్ స్పష్టం చేశారు.



## కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా..

### మక్తల్ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి..

### నియోజకవర్గంలో వాకిటి శ్రీహరికి ప్రజల బ్రహ్మరథం..

మక్తల్ నవంబర్ 23 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్: ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో మక్తల్ తో పాటు తెలంగాణ రాష్ట్రం మొత్తంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు పక్కా అని మక్తల్ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆరేపల్లి, కత్తేపల్లి, తుంపల్లి, వీర రాఘవపురం గ్రామాల్లో ఆయన పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఎప్పుడో ఖాయం అయిందని, భారీ మెజార్టీ కోసమే కార్యకర్తలు, నాయకులు అవిశ్రాంతంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటు మేనిఫెస్టోకు ప్రజల నుంచి విశేష ఆదరణ ఉన్నదని గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎదుర్కున్న కష్టాలు అన్నిటికీ త్వరలోనే ముగింపు ఇస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, కే ప్రశాంత్ రెడ్డి, నాగరాజు గౌడ్, సిద్ధార్థ రెడ్డి వనజ ఆంజనేయులు గౌడ్,రవికుమార్ యాదవ్, ఏ రవికుమార్, గణేష్, నీలప్ప పాల్గొన్నారు.

## గెలిచినా తరువాత వచ్చే జీతాన్ని నగరంలో పేద విద్యార్థుల ఉన్నత చదువుకు ఉపయోగిస్తా

### బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ



ఈ రోజు నగరంలో గిరిరాజ్ గ్రౌండ్‌లో జరిగినా భారీ బహిరంగ సమావేశం లో బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డ గారు హాజరైనారు ఈ సందర్బంగా సభ ని ఉద్దేశించి బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ నగర ప్రజలు గెల్పించిన తరువాత నాకు వచ్చే జీతాన్ని నగరం లోని పేద ప్రజల ఉన్నత చదువుకు ఉపోయోగిస్తా అని హామీ ఇచ్చారు ఇప్పటి వరకు నా ట్రస్ట్ ద్వారా అనేక మంది విద్యార్థుల కు చేయూత అందించడం జరిగింది అన్నారు నా ట్రస్ట్ ద్వారా సేవ కార్యక్రమాలు చేస్తూనే జీతాన్ని కూడా ప్రజలకోసం ఉపయోగిస్తా అన్నారు నగర పరిస్థితి దారుణం అన్నారు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నారు నేను గేలిచినా తరువాత కమిషన్ మాటే ఉండదు అన్నారు ప్రజల కు సేవ చేయడానికి రాజకీయాల్లో వచ్చాను అన్నారు షబ్బీర్ అలికి, బిగలా కు డిపాసిట్ రాదు అన్నారు బొడ్డెమ్మ చెరువు అభివృద్ధి అని చేప్పి కోట్ల రూపాయలు అవినీతి జరిగింది అన్నారు అన్ని వర్గాల ప్రజల క్షేమమే నాకు ఆనందాన్ని ఇస్తుంది అన్నారు నగరంలో క్యాంపు కార్యాలయం తప్పు డివిజన్ లోని బస్తీ లను చూస్తే వాళ్ళ గోస అర్థం అవుతుంది అన్నారు బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తా అన్నారు పేదల అందరికి ఇండ్ల పట్టాలు, అవాస్ యోజన ద్వారా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తాను అని అన్నారు నగరం లో సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి తీసుకొస్తా అన్నారు ముక్యంగా మా మేనిఫెస్టో ఉచిత విద్య, ఉచిత వైద్యం అన్నారు షబ్బీర్ అలిని నిజామాబాదు ప్రజలు నమ్మరు అన్నారు అతను ఎవరి దుతోనో ప్రజలకు తెలుసు అన్నారు బీజేపీ గెలుస్తే అభివృద్ధి జరుగుతుంది అన్నారు %దీ=హా%, కాంగ్రెస్ నాయకులు మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని అన్నారు ఒక్క బీజేపీ కమలం గుర్తు కు ఓటేసి నన్ను గెలిపించాలని అన్నారు కుల సంఘాల అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు %ూజ% వర్గీకరణ తో మా సోదరుల కు న్యాయం జరుతుంది బీసీ ముఖ్యమంత్రి బీజేపీ తో నే సాధ్యం అన్నారు.

# కరెంటు తీగలను పట్టుకునే దమ్ము కాంగ్రెస్ నేతలకు ఉందా..

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కష్టాలే..

### టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ మంత్రి కేటీఆర్..



మక్తల్ నవంబర్ 23 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల ఉచిత కరెంటు సరఫరా చేస్తున్నామని, సీఎం కేసిఆర్ పాలనపై అవాకులు చెవాకులు పేలుతున్న కాంగ్రెస్ నాయకులకు రాష్ట్రంలోని ఏ మూలన ఉన్న పల్లెలోనైనా సరే కరెంటు తీగలను పట్టుకునే దమ్ము తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు ఉందా అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో గురువారం సాయంత్రం భారీ జన సందోహం మధ్య కేటీఆర్ ప్రత్యేక రోడ్ షోను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి లో తెలంగాణ రాష్ట్రం ముందుకు దూసుకుపోతున్నదని అన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ లేనంత అభివృద్ధిని చేసి దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దామన్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వమని అడుగుతున్న కాంగ్రెస్ పార్టీ గతంలో 11 సార్లు 55 ఏళ్ల పాటు అధికారంలో ఉంటే ఏం అభివృద్ధి చేసిందన్నారు. తెలంగాణలో గతంలో ప్రజలు పడ్డ కష్టాలన్నీటికి కాంగ్రెస్ పార్టీ కారణమని, మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు కష్టాలు తప్పవు అన్నారు. దేశంలో సామాన్య మానవుడి నడ్డి విరిచేలా నియంత పాలన సాగిస్తున్న బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఏం మొహం పెట్టుకుని తెలంగాణలో ఓట్లు అడుగుతున్నదని అన్నారు. ఇక్కడ క్యాడర్ లేకుండా గెలిచేస్తున్నామని సోషల్ మీడియాలో అబద్ధ ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కృషితో నియోజకవర్గంలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, అలాగే అన్ని రంగాల్లో నియోజకవర్గం అభివృద్ధి సాధించిందన్నారు. మరోసారి చిట్టెం రామ్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపుదామన్నారు. మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మక్తల్ ను రెవిన్యూ డివిజన్ గా ప్రకటించడంతో పాటు ఆత్మకూరుకు వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయించి, ఆధునిక హంగులతో నిర్మిస్తామన్నారు. అలాగే మక్తల్ నారాయణపేట రోడ్డును ఫోర్ లైన్ రోడ్డుగా విస్తరిస్తామన్నారు. నియోజకవర్గంలో అక్కడక్కడ మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణమంతా గులాబీ మయంగా మారడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు పి. నరసింహ గౌడ్, రాజేష్ గౌడ్, బిఆర్ఎస్ రాజుల అసిరెడ్డి, లలితమ్మ ముదిరాజ్,కౌన్సిలర్ శ్వేత విష్ణువర్ధన్ రెడ్డి, అన్వర్, మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.